కొంటె కథ

# అర్థరాత్రి! ఆడది!!

## వాల్తేరు రైల్వే స్టేషను.....

'ఈస్టుకోస్టు' ఎక్స్‌ప్రెస్ మూడో నెంబరు ప్లాట్‌ఫాం మీదికి నెమ్మదిగా వచ్చి ఆగింది. 'టూటైర్' రిజర్వేషన్ కంపార్ట్‌మెంటులోంచి, చేతిలో ఓ పెద్ద గచ్చకాయరంగు ప్లాస్టిక్ బుట్టతో దిగిందామె. సన్నపాటి జల్లుతో కూడిన చల్లటి గాలి. ఒక్కసారి ఆమె ఒంటిని తాకేసరికి, చలితో చిన్నగా వణికిందామె. చేతిలోని ప్లాస్టిక్ బుట్టను నేలకాన్చి, పైటకొంగును తలమీదుగా నిండుగా భుజాల చుట్టూ కప్పుకుని నేలకాన్చిన ప్లాస్టిక్ బుట్టను చేతిలోకి తీసుకుని, ఓ సారి ప్లాట్‌ఫాం అంతా కలయజూసింది.

అది మూడో నెంబరు ప్లాట్‌ఫాంకావడం మూలాన జనం పల్చగా ఉన్నారు. ట్రెయిన్ దిగిన ప్రయాణీకులంతా స్టేషన్ బయటికెళ్ళడానికి ఒకటో నెంబరు ప్లాట్‌ఫాంకేసి నడుస్తున్నారు.

ఆమె మరో సారి ప్లాట్‌ఫాం అంతా పరికించింది.

తనకోసం స్టేషన్‌కి రావలసిన మధు ఎక్కడా కనిపించలేదు. ఈ రోజు ఇదే ట్రెయిన్‌కి వస్తున్నట్టు ముందుగా ఉత్తరం రాసినా మధు స్టేషన్‌కెందుకు రాలేదో ఆమెకర్థం కాలేదు.

ఎప్పుడో ఎనిమిది గంటల వేళప్పుడు వాల్తేరు చేరాల్సిన రైలు, నాలుగ్గంటలు లేటుగా, దిగబడ్డం వల్ల ఇలా జరిగి ఉండొచ్చనిపించిందామెకి. పాడు ట్రెయిన్ సకాలంలో వచ్చుంటే తనకు మరొకరి అవసరం లేకుండా ఎంచక్కా ఒక్కతే ఇంటికి వెళ్ళిపోగలిగి ఉండేది.

కాని ఇది సమయంకాని సమయం. అందులోనూ మాయదారి ముసురొకటి... ఈ దేశానికి అప్పుల బాధ.. ఈ విశాఖపట్నానికి అల్పపీడన బెడద ఎప్పుడు లేకుండా పోతాయో అంటూ ఆమె విసుక్కుంది.

దాదాపు మూడు సంవత్సరాల తర్వాత తను మళ్ళీ ఈ విశాఖపట్నంలో అడుగు పెడుతోంది. అదీ ముఖ్యంగా 'మధు'ని చూడాలన్న తపనతోనే.

మూడేళ్ళ క్రితం, ఇదే స్టేషన్‌లో ఓ 'సాయం సమయంలో గోదావరి ట్రెయిన్ ఎక్కించి, ట్రెయిన్ కదులుతుండగా, తన నుదుటన మధు పెట్టిన ముద్దు తనకింకా గుర్తే. తనంటే ఎంత పిచ్చో... ఇక్కడ ఉన్నన్నాళ్ళూ కొంగు పట్టుకు తిరిగేవాడు ఇక్కణ్ణుంచి వెళ్ళాకమాత్రం..ఉత్తరాల్లో ఎంత ప్రేమా, ఎంత అభిమానం వొలకబోసేవాడని... మరి అలాంటి వాడు తను ఇన్నాళ్ళకు మళ్ళీ విశాఖపట్నం వస్తుంటే, స్టేషన్ కి రాలేదంటే ఏమనుకోవాలి?

ఆమెకు ఏమనుకోడానికీ పాలుపోలేదు.

ఆశ చావక మరోసారి చుట్టూ చూసింది. ఊహూ... ఎక్కడా కనిపించలేదు.

అసలింతకీ వచ్చాడా.. లేదా?

అసలు వస్తాడా... రాడా?

ఆమెకి అంతలోనే అనుమానం... ఇక్కడ వర్షం పడితే చాలు ఫోన్లూ... పోస్టలు వాళ్ళూ పనిచెయ్యకపోవడం మామూలే... బహుశా ఉత్తరం అందలేదేమో!

ఆలోచనల్లో ఆమె దృష్టి ఎదురుగా వేలాడుతున్న గడియారంపై పడింది.

పన్నెండూ ముప్పై!

అంటే అర్థరాత్రి దాటి అరగంటయింది.

అంతే! ఆమె గుండెల్లో సన్నగా దడమొదలయింది.

ఇప్పుడెలా?

ఈ ముసురుపట్టిన రాత్రి... అందులోనూ ఈ అపరాత్రి సమయంలో తను ఒంటరిగా, క్షేమంగా ఇల్లు చేరగలదా?

ఆమె శరీరం చిన్నగా కంపించింది.

"ఛ... ఛ... మధు తననెప్పుడూ నిర్లక్ష్యం చెయ్యడు. తనను ఆట పట్టించాలని బహుశా మెయిన్ గేటు దగ్గర ఎదురు చూస్తున్నాడేమో... ఈ ఆలోచనతో ఆమెకు మళ్ళీ కొంత ఊరట కలిగింది.

ఆమె మెయిన్ గేటు కేసి నడిచింది.

ఓవర్ బ్రిడ్జి దగ్గరకొచ్చేసరికి, బ్రిడ్జి మెట్ల పక్కన పార్సిలు గది ముందు పేకాడుతున్న రౌడీ మూకపై ఆమె దృష్టి పడింది. తప్ప తాగినట్టున్న ఎర్రటి కళ్ళతో... దుబ్బు జుట్టుల్తో... చూడ్డానికే పరమ జుగుప్సాకరంగా ఉన్నారు. వాళ్ళు చూస్తే నలుగురు... పైగా తాగున్నారు... తను చూస్తే ఒంటరి ఆడది... ఈ చీకట్లో ఒక్కసారి తనమీద దాడి చేస్తే.. అంతే.. ఆమె అడుగుల వేగం పెరిగింది. పరుగులాంటి నడకతో బ్రిడ్జి దాటి, మెయిన్‌గేటు దగ్గరకొచ్చాక గానీ, ఆమె మనసు కుదుటపడలేదు. గేట్లో టికెట్ కలెక్టర్ చేతికి టికెట్ అందించి, గేటు దాటిన ఆమెను ఒక్కసారిగా మళ్ళీ నీరసం ఆవహించింది.


'మధూ' అక్కడా లేడు!

ఆమెకేం చెయ్యడానికీ పాలుపోలేదు. కాళ్ళు ముందుకు కదల్లేదు.

'మధు' మీద ఒక్కసారిగా కోపం ముంచుకొచ్చింది.

స్టేషన్ ముందు 'సోడియం వేపర్ ల్యాంపుల వెలుగులో వచ్చటి ఆమె వొళ్ళు, చిరుచెమటతో మెరుస్తోంది.

ఇంతలో.. 'ఎక్కడికెళ్ళాలి... ఎక్కడికెళ్ళా



ఎం'టూ రిక్షావాళ్ళూ, ఆటో డ్రైవర్లూ ఆమె చుట్టూ మూగి 'భాంగ్రా' డాన్స్ చేయడం మొదలెట్టే సరికి, ఆమె గుండెల్లో మళ్ళీ రైళ్ళు పరిగెత్తడం ప్రారంభించాయి.

మళ్ళీ ఇంతమంది మొరటుమగాళ్ళ మధ్య ఒంటరిగా తను అయితే అంతలోనే ధైర్యం కూడగట్టుకుని, "అక్కర్లేదు.. నాకోసం మా వాళ్ళొస్తారు" అంటూ గబగబా బస్టాపు కేసి నడిచింది.

అసలు స్టేషన్లో ఆటోలని వరుసక్రమంలో పంపించడానికి ఉండే పోలీసు బందోబస్తు కూడా, ముసురు మూలాన్ననుకుంటాను ఈరోజు లేరు. లేకపోతే ఈ సమయంలో ఉండరో.. పోలీసులుం టే మాత్రం.. వాళ్ళు మాత్రం మగాళ్ళు కారా?.... మామూలు మగాళ్ళకన్నా 'పరమ ప్రమాదం ఈ పోలీసోళ్ళు....

"ఎక్కడికెళ్ళాలమ్మా.. ఈ టయింలో బస్సు లుండవు...."

ఆమె ఆలోచనల్లోంచి తేరుకుని చూసింది...


ఎదురుగా గూడువేసిన రిక్షా... దానిముందు నెత్తిన రబ్బరు టోపీతో... గూనితో ఒంగి నిల్చున్న రిక్షావాడు...

ము గాడు!

అయితే, యాభై అరవైయేళ్ళ వయసున్న గూనివాడు.

ఆమె క్షణకాలం ఆలోచించింది.

'అతడివల్ల తనకెలాంటి ప్రమాదం వాటిల్లదో దనీ.. ఆ సమయంలో అంతకన్నా గత్యంతరం లేదనీ ఆ రిక్షావాడికి వినిపించనంత మెల్లగా, అతి రహస్యంగా ఆమె అంతరాత్మ హెచ్చరించే సరికి,




## పెట్టండి


"ఒరే రంగా నువ్వు పని సరిగ్గా చేయడం లేదు. ఇంకొకడిని పనిలో పెట్టుకోవాలనుకుంటున్నా ను" అన్నాడు యజమాని నౌకరుతో.

"తప్పకుండా పెట్టండి. నాకు సాయంగా ఉంటాడు" అన్నాడు నౌకరు యజమానితో.

కె.వి.మధుసూదనరావు,
కాకినాడ.

ఆమె బేరమాడకుండా రిక్షా ఎక్కి కూర్చుని "శంకరమఠం"పోనియవయ్యా" అంది ప్లాస్టిక్ బుట్టను వొళ్ళో పెట్టుకుంటూ. రిక్షావాడు మారుమాటాడకుండా రిక్షా ముందుకు లాగించా డు.

వాన జల్లులో రిక్షా ముందుకు కదులుతూనే




'మధు చక్రవర్తి'

ఉంది.

ఎదురుగాలి మూలాన రిక్షాలోకి వాలుపురుకొడుతోంది.

రిక్షా రైల్వే క్లబ్బు... ఎమ్మీయస్ గ్రౌండ్స్... దొండపర్తి జంక్షను దాటింది.

రిక్షాలో కూర్చున్న ఆమెకి మళ్ళీ గుండాగినంత పనైంది.

ఎదురుగా.. రైల్వే హాస్పిటల్ ముందు, మూసేసిన బార్ బయట ఎవరో తాగుబోతులు గుంపుగా చేరి, వచ్చే పోయే ఆటోల్ని.... రిక్షాల్ని "ఆపూ .. ఆపూ..." అంటూ అరుస్తూ, తూలుతూ వెంటబడుతున్నారు.

రిక్షాలో ఉన్న ఆమె గుండెల్లో అలజడి మొదలయింది.

ఎదురుగా తాగుబోతుల గుంపు...

రిక్షాలో తను ఒంటరి ఆడది..

ఈ ముసురు పట్టినవేళ... ఈ అర్థరాత్రి పూట... తనకేదైనా జరగకూడనిది జరిగితే.. ఈ ముసలి గూని రిక్షావాడు తనని ఆదుకోగలడా... ఆమె తనకేం కాకూడదని... తననింటికి క్షేమంగా చేర్చమనీ కళ్ళు మూసుకుని, మనసులోనే కనకమహాలక్ష్మి అమ్మవారికీ... సింహాద్రి అప్పన్న స్వామికీ మొక్కుకుంది.

మళ్ళీ ఆమె కళ్ళు తెరిచేసరికి రిక్షా తాగుబోతుల గుంపును దాటిపోయింది. ఆమె గుండెల్నిండా గాలి పీల్చుకుంది. ఆ తాగుబోతుల గుంపేగానీ, ఈ ముసలి గూని రిక్షావాణ్ణి చితకబాది తనని, ఏ చీకటి సందులోకో లాక్కుపోయి, అఘాయిత్యం చేస్తేనో.. రోజూ పేపర్లలో ఎన్ని వార్తలు చూడటంలేదూ... దేశానికి స్వాతంత్రం వచ్చి, నలభై రెండేళ్ళు దాటినా... ఓ ఆడది ఈ దేశాన్ని ప్రధానిగా పాలించినా...ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయమహిళా సంవత్సరాన్ని ప్రకటించినా.. ఇంకా ఈ దేశంలో స్త్రీకి సంపూర్ణ స్వేచ్ఛ... స్వతంత్రత, రక్షణ ఎక్కడా కనుచూపుమేరలో కనిపించడంలేదు. ఇంకా ఎందరు రాణీ రుద్రమలు... ఝాన్సీ లక్ష్మీబాయిలు అవతరించాలో...

ఆమె ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ, రిక్షా ఒక్క కుదుపుతో ఆగింది.

ఆమె గుండె మళ్ళీ అదుపు తప్పింది.

ఇంతలో గూని రిక్షావాడు రిక్షాలోని ఆమె మొహం మీదికి తన ముఖాన్ని చేర్చి, ముందుకు పొడుచుకు వచ్చిన గారపళ్ళను తెరిచి పెట్టి, "శంకరమఠం కొచ్చేసిందమ్మగోరు" అని అనేసరికి, ఆమెకో క్షణం అర్థంకాలేదు. అంతలోనే అర్థమై సంతోషంతో ఎగిరి గంతెయ్యాలనిపించింది. అంతే... ఒక్క ఉదుటన రిక్షాలోంచి దూకి, రిక్షావాడి చేతిలో ఓ పద్ది రూపాయలనోటు కుక్కి, రిక్షాలోని ప్లాస్టిక్ బుట్టను చేత బుచ్చుకుని, 'శంకరమఠం' కుడివేపు వీధిలోని మొట్టమొదటి సిమెంట్ రంగు ఇంటిముందు నిలబడి, కాలింగ్ బెల్లుమీద చూపుడు వేలు నొక్కిపట్టి, అలానే ఉంచేసింది.


అర్థరాత్రి పూట ఎమెర్జెన్సీ అలారంలా... ఫైరింజన్ సైరన్‌లా ఒకటే రొదపెడుతున్న ఈ చప్పుడుకి, ఆ ఇంట్లో వాళ్ళేగాక, ఆ వీధిలో ఉన్నవాళ్ళంతా తుళ్ళిపడి లేచి పోయి, తెరిచిన కిటికీల్లోంచి, గుమ్మల్లోంచి, తలకాయలు బైటపెట్టి చూడసాగారు.


తమ ఇంటి తలుపు తెరిచిన మధుకూడా, తమ గుమ్మం బయట నిల్చున్న వ్యక్తిని చూసి, ఆశ్చర్యంతో నోరెళ్ళబెట్టాడు. మధుని చూసిన ఆమె ఉక్రోషంతో,. "ఏం అలా నోరెళ్ళ బెట్టేశావేం?... నేను వస్తున్నట్టు ఉత్తరం రాసినా, నువ్వు స్టేషన్‌కి రానంత మాత్రానా, నేనొక్కతినే ఇంటికి రాలేననుకున్నావా? 'ఈ దేశంలో ఆడది అర్థరాత్రి నడివీధిలో నిర్భయంగా.. సురక్షితంగా సంచరించగలిగిననాడే ఈ దేశానికి అసలైన నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు' అన్న గాంధీగారి కల ఈ రోజునేను నిజం చేశాను." నా గురించి... నా ధైర్యం గురించి నీకింకా తెలీదు..." అంటూ రెచ్చిపోతున్న ఆమె వాక్ప్రవాహానికి అడ్డొస్తూ....

"ఆగాగు...నువ్వొస్తున్నట్టు ఉత్తరం రాశావా? అయితే నువ్వొచ్చేశావ్‌గా... రేపు నువ్వే స్వయంగా ఆ పోస్టుమేన్నుంచి, ఆ ఉత్తరం అందుకుందువుగాన్లే... ఇంకేంటన్నావ్... గాంధీ గారి కలను నువ్వు నిజం చేశావా... వహ్వా.... గాంధీగారి దృష్టిలో ఆ ఆడదంటే ఎవరనుకున్నావ్? వయసులో పరువంతో, వొంటినిండా నగలతో ఉన్న అందమైన యువతి... అంతేగానీ, నీలాంటి బోడిగుండు, బోసిమూతి బామ్మకాదు.. నీ దగ్గర దోచుకోడానికేం ఉన్నాయనీ.. వయసా... సొంపుసొంపులా.. నగలా... నగదా.. నీ బోడి ప్లాస్టిక్ బుట్టలోని, ఇత్తడి మరచెంబూ... రుద్రాక్ష మాల... భగవద్గీత... ముక్కుపొడుం డబ్బీ, డొక్కు విసనకర్ర... ఇవెవడిక్కావాలి? మహాగొప్ప సాహసం చేశావుగా నీ.." అంటూ ఇరవై ఆరేళ్ళ మధు ఆట పట్టించేసరికి...

"పోరా భడవకానా..ఎంతలేసి మాటలంటున్నావ్..ఉండు నీ పన్చెప్తా..." అంటూ మనవడి నెత్తిన ఓ మొట్టికాయ వేసి, ఇంట్లోకి అడుగు పెట్టింది అరవై ఆరేళ్ళ ఐరావతమ్మ చేతిలో గచ్చకాయరంగు ప్లాస్టిక్ బుట్టతో.....

*



## భలేవారే...!

"ఒరే రాముా... నేనే మంత్రినైతే" అనే వ్యాసం వ్రాయమంటే వ్రాయకుండా అలా కూర్చున్నావేమిటి?"

"భలేవారే... మంత్రులెక్కడైనా వ్యాసాలు వ్రాస్తారేమిటి? సెక్రటరీలతో వ్రాయిస్తారు కాని" చెప్పాడు రాము.

కె.ఎ.మధుసూదనరావు,
కాకినాడ.